గంటనుంచి బైటపడేదట్లా?

వీధిదీపాలు వెలిగాయి

సీతాపతి ఇంకా తిరుగుతూనే వున్నాడు.

రోడ్డుప్రక్కగా ఆగివున్న ఫియట్ కార్లో ఒక వ్యక్తి కూర్చునివుండటం చూశాడు.

అవును అతనే.... తన మామగారి ఇంటిఎదురుగా వుండే వ్యాపారస్తుడు రంగధామరావే!

అమ్మయ్య! అతగాడ్ని చూడగానే ప్రాణం లేచొచ్చినట్టయింది.

కారుదగ్గరకెళ్ళగానే సీతాపతివి చూస్తూ అతను పలకరించాడు

ఏమండీ ఇక్కన్నారు!

మరేం లేదండీ.... ఆఫీసుడ్యూటీమీద వచ్చాను.... సమయానికి మీరు కల్పించారు....

"ఏమిటి విషయం?—రండి!...."

సీతాపతి కూడా కార్లో కూర్చుని 'చూడండీ .... ఆఫీసు డ్యూటీలో వస్తుంటగా అనుకోని అవాంతరం వొకటి వచ్చింది. అర్జంటుగా నాకో వెయ్యి రూపాయలు కావాలి. నేను రేపే మామగారింటికొచ్చి మీకు ఇచ్చేస్తాను—ప్రస్తుతానికి అంత మొత్తాన్ని మీరు సర్దిసాయపడాలి. తప్పదు. అవసరం అలాంటిది...' గుక్కతిప్పుకోకుండా మాట్లాడేశాడు.

'ఓస్ అదెంతపని....మీరు ఇవ్వరన్న అనుమానం నాకు లేదు — మీరివ్వటం ఆలస్యమైనా మీ మామగారి నద్దైనా తీసుకోగల్ను .... ఇంద తీసుకోండి ....' పెర్లిన్‌లాల్చీ జేబులోంచి పది వంద రూపాయల నోట్లు అందించాడు—

అనుకోకుండా మిమ్మల్ని కల్సుకున్నందుకు. కాదనకుండా దేవుడిలా మీరు నా అవసరానికి ఆదుకున్నందుకు.... మీకు చాలా ఋణపడి వుంటాను....

అనేసి పెద్ద పెద్ద అంగలేసుకుంటూ రాజశేఖరం లాడ్జింగ్ వైపు నడిచాడు సీతాపతి—

నడుస్తున్న సీతాపతికి వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్టనిపించింది.

లాడ్జింగ్ రెండో అంతస్తులోకి వెళ్ళి 24వ గది ముందు నిల్చుని కాలింగ్ బెల్ నొక్కాడు సీతాపతి.

గది తలుపులు తెరుచుకున్నాయి—

గదిలోకి ప్రవేశించిన సీతాపతి వెంటనే గది తలుపులు మూసేసి వచ్చి వినయంగా రాజశేఖరం ముందు నిల్చున్నాడు—

డబ్బు చేతికి అందిస్తూ మీ మేలు ఎన్నటికీ మర్చిపోను సార్! — అబ్బాయి

విద్య ●

